మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

# ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలి

- స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రత
- పారదర్శక ఎన్నికలే లక్ష్యం
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్


స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న నైస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి క్షేత్రస్థాయిలో పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా,పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసే ప్రతి టేబుల్ వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థుల ఏజెంట్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రతి అభ్యర్థికి ఒక ఏజెంట్ చొప్పున ఐడి కార్డులు జారీ చేయాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్దతో పాటు కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పదో తేదీన జరగనున్న పోలింగ్‌కు అవసరమైన సామాగ్రి పంపిణీని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అంతకుముందు నాగర్‌కర్నూల్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో బ్యాలెట్ పత్రాలు, ఎన్నికల సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ పేపర్ల తనిఖీ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలనిరిటర్నింగ్ అధికారులకు సూచించారు.నాగర్‌కర్నూల్ మున్సిపల్ కార్యా లయంలో రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న బ్యాలెట్ పేపర్ల తనిఖీని కలెక్టర్ పరిశీలించి, బ్యాలెట్ పేపర్లలోని వివరాలు ఫారం-7లో ఉన్న విధంగానే ఉన్నాయో లేదో ఖచ్చితంగా నిర్ధారించుకోవాలని ఆదేశించారు.ఎలాంటితప్పులు, సందేహాలకు ఆస్కారం లేకుండా చూడాలని సూచించారు. అభ్యర్థులందరికీ కౌంటింగ్ నోటీసులు తప్పనిసరిగా జారీ చేసి, ప్రతి ఒక్కరికీ సమాచారం అందేలా చూడాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు. ఎన్నికలప్రక్రియను సజావుగా,నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అధికారులు సమన్వ యంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట నాగర్‌కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## ఎన్.హెచ్ 167కే భూసేకరణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష..

- జాతీయ రహదారి భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లాలో 167కే జాతీయ రహదారి అవసరమైన చివరి దశలో ఉన్న కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ పరిధిలో ఉన్న భూసేకరణకు సంబంధించి భూసేకరణ ప్రక్రియలో పురోగతిని,పరిహార చెల్లింపులను వేగవంతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రెవెన్యూ, జాతీయ రహదారి శాఖల అధికారులను ఆదేశించారు. శుక్ర వారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జాతీయ రహదారి అధికారులు, రెవిన్యూ శాఖల అధికారులతో భూ సేకరణ, నిర్మాణ పురోగతి పనులపై కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న చివరి దశ భూ సేకరణలో జాప్యం చేయకుండా మానవీయ కోణంలో రైతులకు లాభాలు వివరించి, త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రాంతాల వారిలో అవసరమైన భూసేకరణలో సమస్యల వివరాలను కలెక్టర్ ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణ పనులను వేగంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్డీవో లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రెవిన్యూ జాతీయ రహదారి నిర్మాణ పనుల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులతో మాట్లాడి వారి ప్రయోజనాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని దేశీ ఇటికాల భూసేకరణ నోటిఫికేషన్లు, పరిహారం, అవార్డుల ఖరారు వంటివి అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి త్వరితగతిన న్యాయం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో జాతీ రహదారి భూ సేకరణ అధికారి సత్యనారాయణ, డిఈ రమేష్ బాబు, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి ఆర్డీవోలు, సురేష్, బన్సీలాల్, జనార్దన్ రెడ్డి కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ పార్టీకి ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదు
- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ


కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న పాలమూరు ఎంపీ డీకే అరుణ

**అమరచింత ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి సాధ్యమని పాలమూరు ఎంపీ డీకే అరుణ అన్నారు. శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని జగన్ వాడలో బిజెపి పార్టీ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసి అధికారం చేపట్టిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించారని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లు 4000 ఇస్తామని వాగ్దానం చేసిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని అలాగే మహిళలకు 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఇవ్వలేదని ఆమె ప్రశ్నించారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఓట్ల అడిగే హక్కు లేదని ఆమె అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో అమృత్ పథకం ద్వారా మంచినీటి సౌకర్యం డ్రైనేజీలు, సిసి రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించామని ఆమె అన్నారు.మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి పార్టీ 10 వార్డులలో గెలిస్తే కేంద్రం నిధులతో అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని ఆమె అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను బిజెపి కార్యకర్తలు గడప గడపకు తీసుకెళ్లాలని ఆమె కార్యకర్తలను కోరారు. అమరచింత మున్సిపాలిటీ ప్రజలు బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఆదరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి, బిజెపిపట్టణ అధ్యక్షురాలు మంగ లావణ్య, బిజెపి సీనియర్ నాయకులు పగడాకుల శ్రీనివాస్, నరాల నారాయణ, మంగ ఆంజనేయులు, క్యామ భాస్కర్,ఎస్ వెంకటేశ్వర్లు, మరాఠీ అశోక్ కుమార్, మంత్రి సుధీర్, తోకలి భీమసేన, తిరుమల రఘు,అలాగే అభ్యర్థులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల కౌంటింగ్ కోసం సిబ్బంది కేటాయింపు పూర్తి


ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్ల పై సూచనలు ఇస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కోసం మొదటి ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బందిని కేటాయింపును పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.శుక్రవారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి మొదటి ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గద్వాల్, అలంపూర్,అయిజ,వడ్డేపల్లి మున్సిపాలిటీలలో మొత్తం 76 కౌంటింగ్ టేబుల్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కౌంటింగ్ కేంద్రాలలో విధులు నిర్వర్తించేందుకు 76 మంది సూపర్వైజర్లు,152 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు కలిపి మొత్తం 228 మంది సిబ్బందిని మొదటి ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.కౌంటింగ్ విధుల కోసం అవసరమైన సిబ్బందిని కేటాయించడంతో పాటు అదనంగా 20 శాతం సిబ్బందిని రిజర్వుగా ఉంచినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ అధికారుల కేటాయింపులో పూర్తి పారదర్శకతను పాటిస్తూ,ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించినట్లు తెలిపారు.జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,డిప్యూటీ సీఈఓనాగేంద్రం,ఎన్నికలసిబ్బందిరమేష్ పాల్గొన్నారు.

# ఎన్నికల బాధ్యత సూక్ష్మ పరిశీలకుదే

- ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి
- జిల్లా ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయనిదేవి, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా ఎస్‌వీఎస్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన సూక్ష్మ పరిశీలకుల శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి జిల్లా ఎన్నికల పరిశీలకురాలు కాత్యానియనిదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకురాలు సూక్ష్మ పరిశీలకులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎన్నికలను నిష్పక్షపాతంగా,న్యాయంగా,స్వేచ్ఛగా నిర్వహించే బాధ్యత పూర్తిగా సూక్ష్మ పరిశీలకులదేనని స్పష్టం చేశారు. జిల్లాలో మహబూబ్‌నగర్ కార్పొరేషన్, దేవరకద్ర, భూత్పూర్ మునిసిపాటిలలో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా ముందుగా గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సూక్ష్మ పరిశీలకులు విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల సంఘానికి కళ్లు చెవుల్లాంటివారని వారు అప్రమత్తంగా ఉండి ఎన్నికల ప్రక్రియసమర్థవంతంగా,న్యాయంగా సాగేలా చూడాలని సూచిం చారు. ఈనెల 11వ తేదీన జరిగే పోలింగ్ రోజున, కేటాయించిన పోలింగ్ కేంద్రానికి కనీసం ఒక గంట ముందుగా చేరుకోవాలని, అక్కడ పోలింగ్ అధికారులు చేపట్టే బ్యాలెట్ బాక్సుల సిద్ధీకరణ, పోలింగ్ ఏజెంట్ల నియా మకం, పత్రాల నిర్వహణ తదితర ఎన్నికలకు ముందస్తు చర్యలను నిశితంగా గమనించాలని తెలిపారు.అలాగే ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లోఎన్నికలు ఎన్నికల నియమావళి ప్రకారం జరుగుతున్నాయా లేదా,ఎక్కడైనాపక్షపాత ధోరణికనిపిస్తుందా అనే విషయాలను పరిశీలించాలని సూచించారు. పోలింగ్ ముగిసిన అనంతరం సాయంత్రం 5 గంటల తర్వాత మిగిలి ఉన్నఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేసి,క్యూలో ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని అన్నారు. అనంతరం బ్యాలెట్ బాక్సులను సీలు చేసే విధానాన్ని కూడా జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు.ఎన్నికలసంఘం ద్వారా అందజే యబడిన అనెక్సర్-1, అనెక్సర్-2 లోని చెక్‌లిస్ట్‌లను సక్రమంగా నింపినేరుగా ఎన్నికల అధికారికి సమర్పించాల్సిందిగా సూచించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, మాస్టర్ శిక్షకులు డా.బాలు యాదవ్ బైకానీ, డివైయస్‌ఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌కు ఫెసిలిటేషన్ సెంటర్

ఈ నెల 7,8 తేదీల్లో పెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు హక్కు వినియోగించుకోవచ్చు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందితమకు ఓటు హక్కు కలిగిన మునిసిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేయు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఫిబ్రవరి 7,8వ తేదీలలో కూడా ఓటుహక్కు వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. శుక్రవారం ఎస్‌విఎస్ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో జరిగిన పిఒ, ఏపిఒ లకు నిర్వహించిన రెండవ దఫా శిక్షణ కార్యక్రమంలో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 8,9 తేదీల్లో ఉదయం 10.30 నుండి సాయత్రం 5 గంటల వరకు మహబూబ్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ ,భూత్పూర్, దేవరకద్ర మునిసిపల్ కార్యాలయము నందు ఈ సదుపాయము ఉంటుందని ఆమె తెలిపారు. ఓటు హక్కును, ఫెసిలిటేషన్ సెంటర్ లో వినియోగించుకునేందుకు ఉద్యోగస్తులు తమ ఎన్నికల విధుల ఉత్తర్వులు, ఎపిక్ కార్డ్ కాపీని నింపిన ఫారం 12తో పాటు జత పరచి అక్కడే సమర్పించాలని తెలిపారు.


పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# మద్దూర్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేయాలి

మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పిలుపు


మాట్లాడుతున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**మద్దూరు, ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో నూతనంగా ఏర్పడిన మద్దూర్ మున్సిపాలిటీ కార్యాలయంపై తప్పకుండా గులాబీ జెండా ఎగరవేయాలని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర జాతిపిత కేసీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేయడం విడ్డూరమని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కావాలనే కుట్రలు చేసి కేసీఆర్ పరిపాలనపై హేళన చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని పరిపాలించే సామర్థ్యం లేక ప్రతిరోజూ కేసీఆర్ కుటుంబంపై ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మద్దూర్ మున్సిపాలిటీ ఇంఛార్జి కరాటే రాజు నాయక్, ఉమ్మడి మద్దూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షులుగోపాల్ మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు జగదీశ్వర్, బర్ల శివకుమార్, నెల్లి రాములు, హబీబ్, నరసప్ప, విట్టల్, బసప్ప, యువనాయకులు మహేందర్, అంజి,నర్సింలు, చింతలదిండే సర్పంచ్ మైపాల్, పార్టీ అభ్యర్థులు దినేష్, విజయ్, శివకుమార్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే సిఎం లక్ష్యం

- నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ


4
పలకపల్లిలో గ్రామ మహిళా సమైఖ్య భవనానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

## నిర్మాణాలు కెసిఆర్‌వి

- విధ్వంసాలు రేవంత్ రెడ్డివి
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో జోష్ పెంచిన నిరంజనుడు


2

# మున్సిపల్ ఎన్నికల్లో పీవో, ఏపీవోల పాత్ర కీలకం

- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్


శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** మున్సిపాలిటీ ఎన్నికలలో పివో ఏపీఓల పాత్ర కీలకమని, ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం మక్తల్ మున్సిపాలిటీకి కేటాయించబడిన పీవో,ఏపీవోలకు మక్తల్ పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలలో పనిచేసిన అనుభవంతో మున్సిపాలిటీ ఎన్నికలను కూడా సజావుగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ప్రక్రియను జరిపించాలని, పీవోలు హ్యాండ్ బుక్‌ను పూర్తిగా చదివి అందులోని నియమ నిబంధనల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. పంచాయతీ ఎన్నికల పోలింగ్ మధ్యాహ్నం వరకే ముగిసిందని, వెంటనే ఓట్ల లెక్కింపు ఉండేదని, కానీ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని, ఓట్ల లెక్కింపునకు మధ్యలో ఒక రోజు గ్యాప్ ఉంటుందని ఆమె తెలిపారు.కాగా శుక్రవారం నాటి శిక్షణకు కొందరు పీవోలు,ఏపీవోలు నిర్ణీత సమయంలో హాజరు కాకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అందరూ నిబద్ధతతో పని చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. ఆలస్యంగా ఎంతమంది వచ్చారో పేర్లు రాసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు కు సూచించారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే వారికి ఈ నెల 7,8 తేదీలలో వారి వారి మున్సిపాలిటీ కేంద్రాలలోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. శిక్షణకు ఆలస్యంగా వచ్చినట్లే ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రానికి కూడా రావద్దని, ఆ రోజు ఉదయం 9 గంటలవరకు మక్తల్ పట్టణంలోని మినీస్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్/ రిసెప్షన్ కేంద్రానికి విధిగా చేరుకోవాలని ఆమె ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల మాదిరిగా ఈ ఎన్నికలలో దూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం ఉండదని, మక్తల్ పట్టణ పరిధిలో కిలో మీటర్‌లోపే పోలింగ్ కేంద్రాలు ఉంటాయని, మక్తల్ మున్సిపాలిటీ కి సంబంధించి మొత్తం 16 వార్డులకు గాను 38 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ప్రక్రియను విజయ వంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ గౌడ్, తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు, ఇంజినీర్, మేనేజర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


శిక్షణ కార్యక్రమానికి హాజరైన అధికారులు

## 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

- మహబూబ్‌నగర్ డిఇఓ ప్రవీణ్ కుమార్



విద్యార్థులతో సమాధానాలు రాబడుతున్న డీఈవో ప్రవీణ్ కుమార్

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని మహబూబ్‌నగర్ డీఈవో ప్రవీణ్‌కుమార్ సూచించారు.జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ అప్పనపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను సందర్శించి అన్ని తరగతులను పరిశీలించారు. ప్రత్యేకంగా 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి కచ్చితంగా ప్రతి ఒక్కరు కూడా ఉత్తీర్ణత సాధించాలని దానికి తగిన విధంగా ఇప్పటినుంచే సిద్ధం కావాలని సూచించారు.అలాగే మూడో తరగతి విద్యార్థులను ఎఫ్ఎల్ఎస్ సన్నదతపై పరీక్షించి ఇంకా బాగాసిద్ధం కావాలని సూచించారు.అక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులకు శుభ్రత విషయంలో కాని, ఆహార నాణ్యత విషయంలోకాని,నాణ్యమైనచదువు విషయంలోగాని ఏలాంటి నిరక్ష్యం వహించరాదని ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారితో పాటుఎపంవో దుంకుడుశ్రీనివాస్,సీఎంవో సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు నిత్యం చేపట్టాలి

### మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి



పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** మున్సిపల్ అధికారులు, సిబ్బంది నిత్యం పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోతొమ్మిదో వార్డులో జయప్రకాష్ నగర్‌లో డ్రైనేజీ పనులను, చీకూరిగూడెంలో మిషన్ భగీరథ పైప్ లైన్ డ్యామేజ్ ను పరిశీలించారు. కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ జి.లక్ష్మారెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ నరేష్, మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మండల కాంగ్రెస్ నాయకులు

**శ్రీరంగాపూర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు శ్రీహరి రాజు, రామచంద్ర యాదవ్, కుమ్మరి గోవిందు, రామరాజు, బహుజన రమేష్,తదితరులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మూడో వార్డు అభ్యర్థి అయిన వెంకటరమణ తో కలిసి గెలుపే లక్ష్యంగా గడపగడప తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది.

## సమ్మెను జయప్రదం చేయాలి



సమ్మె నోటీసు అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా 12న జరగనున్న అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మెడికల్ అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ, కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని, పని భారాన్ని తగ్గించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సదుపాయాలు మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ క్రమంలో ఊట్కూరు పీఎస్సీ మెడికల్ అధికారి సంతోషికి సమ్మెనోటీసును అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్సీ అధ్యక్షురాలు బాలమణి, శివమ్మ,పద్మ,రేణుక, పుష్ప,తిప్పమ్మ, లక్ష్మి,మోబిన్, సుస్మిత,రాధ, శానమ్మ, పరమేశ్వరి, అశ్విత, శంకరమ్మ, మల్లమ్మతో పాటు సీఐటీయూ మండల కన్వీనర్ బి.నారాయణ పాల్గొన్నారు అలాగే పులిమామిడి పీఎస్సీ పరిధిలో అధ్యక్షురాలు పద్మమ్మతో పాటు సంతోష్,జైనాబి, మన్నెమ్మ, అనురాధ,అనసూయ, మంజుల,బాలమ్మ, రేణుక, శేజాది, జహంగీర,శాంతమ్మ, విజయలక్ష్మి, సూరమ్మ తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో పులకించిన కౌకుంట్ల

### శ్రీశైల మల్లన్న సన్నిధికి పాదయాత్రగా బయల్దేరిన శివ స్వాములు



పాదయాత్రగా శ్రీశైలానికి బయలుదేరిన శివస్వాములు

**దేవరకద్ర, ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రం లోని శివాలయం ఆవరణలో శుక్రవారం భక్తి పరవశంతో మార్మోగింది. కౌకుంట్ల మండల కేంద్రంలో శివ స్వాములు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధానానికి ఇరుముడి కట్టుకుని బయలుదేరారు. మొదటగా శివ స్వాములుగురు స్వాములు ,శివలింగానికి పంచామృతాలతో రుద్రం నమకం చమకాలతో మహా న్యాస రుద్రాభిషేకం చేశారు. శివ నామస్మరణతో కౌకుంట్ల గ్రామం మార్మోగగా భక్తుల హృదయాలు పరవశించాయి.వివిధ గ్రామాల నుండి వచ్చిన గురుస్వాములు, శివ స్వాములు, గీతాలు, భజనలు, పాటలతో భక్తులు పులకించిపోయారు. శ్రీశైల మల్లన్న సన్నిధికి పాదయాత్రతో బయలుదేరిన శివ స్వాములు గ్రామంలోని గ్రామ దేవతలకు కాయ కర్పూరములు అర్పించినారు. శివస్వాములు ఇరుముడికి పూజలు నిర్వహించి మల్లికార్జున స్వామి అభిషేకానికి పసుపు, కుంకుమ,గంధం, అగరుబత్తీలు, కర్పూరం టెంకాయలు, నెయ్యి,తేనె, చక్కెరమారేడు దళములు, దక్షిణ తాంబూలం బస్తలో వేసుకుని దారణ నిర్వహించారు. శివ స్వాములకు ఇరుముడి ధారణ పూజా కార్యక్రమాలను గోపన్ పల్లి మఠం సురేష్ స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శివ స్వాములను పాదయాత్రకు గ్రామంలోని గ్రామ సర్పంచ్ ఉల్లి నరేష్ కుమార్, మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైలానికి పాదయాత్రగా శివస్వాములు



శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరుతున్న శివ స్వాములు

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** మండలంలోని వడ్డేమాన్ చిన్న వడ్డేమాన్ ఎదలాపూర్ గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని శివ స్వాములు శ్రీశైలానికి పాదయాత్రగా శుక్రవారం బయలుదేరారు.వడ్డేమాన్‌లోని శివాలయంలో శివస్వాముల ఇరుముడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం స్వామి వారికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వాములు ఇరుముడులు కట్టుకుని శ్రీశైలానికి పాద యాత్రగా బయలుదేరి వెళ్లారు. శివ దీక్షలను చేపట్టి ఒంటిపూట భోజనంతోపాటు స్వామివారి ధ్యానంలో ఉంటూ శివనామస్మరణతో నిత్యం పూజలు చేసిన శివ స్వాములు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి బయలుదేరారు. ఫిబ్రవరి 12న శ్రీశైలానికి చేరుకుని స్వామివారికి ఇరుముడులుసమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు.ఈ పాదయాత్రలో పుల్లరి రాజు, దామోదర్, భాస్కర్, అశోక్, వికాస్ నరసింహ ఆయా గ్రామాల శివ స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిటి రోడ్డు పనులకు భూమి పూజ


**బిజినేపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** కల్వకుంట తండా గ్రామపంచాయతీ ఆర్అండ్‌బి రోడ్డు నుండి బిటి రోడ్డు పనులకు సర్పంచ్ కేతావత్ సరోజమాన్య నాయక్ భూమి పూజ చేశారు. ప్రజల మౌలిక సదుపాయాల కల్పన,అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి సహకారంతో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు సర్పంచ్ వివరించారు. రోడ్డు నిర్మాణం పనుల ప్రారంభంలో పిఆర్ఏ ఈ కార్తీక్ రెడ్డి,గ్రామస్తులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



బిటి రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న సర్పంచ్

## నిర్మాణాలు కెసిఆర్‌వి

- విధ్వంసాలు రేవంత్ రెడ్డివి
- మాజీ సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో జోష్ పెంచిన నిరంజనుడు




మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచార జోష్ పెంచి అభ్యర్థులలో ఉత్సాహం పెంచి ప్రజల ఆశీసులు పొందుతున్నారు.శుక్రవారం 1,2,13,14వార్డులో బిఆర్ఎస్‌అభ్యర్థులు కాగితాలశారద, ఉందే కోటి శివ, పి.రాజు,పవిత్ర భాను లతరపున కమాన్ చౌరస్తాలో "కార్నర్"మీటింగులో పాల్గొని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అడిగి ప్రజలను వంచించారని తీవ్రంగా విమర్శించారు.16 ఏండ్ల క్రింద జిల్లా ఏర్పాటు చేసి పరిపాలన సౌలభ్యం కోసం 55రకాల కార్యాలయాలు ఏర్పాటు చేస్తే నిర్మాణాలు చేతకాని రేవంత్ రెడ్డి జిల్లాలను రద్దు చేస్తానంటున్నాడు జిల్లాలను రద్దు చేసే వాళ్లకు ఓట్లు వేయాలా అని ప్రశ్నించారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా కాంగ్రెస్ పార్టీ నిలిచిందని మహిళలకు రూ.2500, కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం,ఆసరా పింఛన్లు రూ. 4000,రైతు భరోసా రూ.15000 ,కెసిఆర్ కిట్టు, విద్యార్థినులకు స్కూటీలు ఎగ్గొట్టారని మున్సిపల్ ఎన్నికలలో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు 42శాతం పెంచివారి ప్రతిష్ట పెంచారని, 1లక్ష 63వేల ఉద్యోగాలు ఇచ్చి యువతను ఆదుకున్నారని కెసిఆర్ సంక్షేమ పాలన మళ్ళీ కావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో గట్టు యాదవ్, బి.లక్ష్మయ్య, రమేష్‌గౌడ్, నందిమల్ల అశోక్, వేణు గోపాల్, గులాం ఖాదర్ ఖాన్, నీలస్వామి, బొబ్బిలి ప్రేమ్ కుమార్, సయ్యద్ జమీల్, జోహెబ్ హుస్సేన్ చిట్యాలరాము,నాగమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరుల జీవితాల్లో వెలుగులు నింపింది కెసిఆర్



బిఆర్ఎస్ పార్టీకి మద్దతు కోరుతున్న మాజీ మంత్రి

**వనపర్తి, ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అక్షా,ఈద్గా,మదీనా మజీదులలో ముస్లిం సోదరులను కలుసుకొని మున్సిపల్ ఎన్నికలలో తమ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో ముస్లిం సోదరుల సంక్షేమం పరుగులు పెట్టిందని షాదికానాలు,మైనారిటీ గురుకులాలు,విద్యార్థులకు విద్యా బరోసా,షాది ముబారక్,రంజాన్ తోఫా, బక్రీద్ ఇనామ్ వంటి వినూత్న పథకాలు అందించారని అదేవిధంగా మైనారిటీలకు ప్రత్యేక డబల్ బెడ్ రూమ్స్,రాజకీయ రిజర్వేషన్లు కల్పించి వారి అభివృద్ధికి కృషి చేశామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్,వేణు గోపాల్,బొబ్బిలి ప్రేమ్ కుమార్, అరీఫ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,ఆవుల రమేష్,నాగన్నయాదవ్, మెకానిక్ శ్రీను,జహంగీర్, శ్రీకర్ గౌడ్, పోతులపల్లి రాజు,జోహెబ్ హుస్సేన్, ఎరువ అరుణ,రహీమ్ తదితరులు ఉన్నారు.

## అసెంబ్లీ హామీలకే దిక్కులేదు మళ్లీ కొత్త హామీలా!?

- ఓట్లకోసం ప్రజల్ని మభ్యపెడుతున్న కాంగ్రెస్
- భూత్పూర్ మున్సిపాలిటీకి రూ.50 కోట్లు కేటాయించింది బీఆరెస్సె
- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



అమిస్తాపూర్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**భూత్పూర్,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలకే దిక్కులేక,హామీలను నెరవేర్చలేకపోయింది. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో ఓటు బ్యాంకు సాధించేందుకు కొత్త హామీలను ముందుకు తెచ్చి ప్రజల్ని మరొకసారి మోసం చేసేందుకు చూస్తోందని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని ఎద్దేవా చేశారు.మున్సిపల్ ఎన్నికలసందర్భంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఆల భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ ఐదోవార్డు, ఏడోవార్డు రాజీవ్ స్వగృహ సారిక టౌన్‌షిప్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు,నాయకులతో కలిసి విస్తృత ప్రచారాలు,రోడ్‌షో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన భూత్పూర్ మున్సిపాలిటీకి తమ ప్రభుత్వ హయాంలో రు.50కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు.రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్యే ఆల స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత వాగ్దానాలను ప్రజలు తిప్పి కొట్టాలని,మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వెంట భూత్పూర్ మున్సిపల్ మాజీ మున్సిపల్ చైర్మన్,పార్టీ భూత్పూర్ మండల అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,మండడి సరోజ్‌రెడ్డి, వాల్యా నాయక్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులు మూష బాలస్వామి,ఎల్ రామకృష్ణ,ఎండి అజీజ్,దేవి రాందాస్,రామాంజనేయులు,రాము రాథోడ్‌తో పాటు పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,సత్తూర్ అశోక్‌గౌడ్,వడ్ల బ్రహ్మయ్య,నరేష్‌గౌడ్, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,మేకల సత్యనారాయణ,మనెమోని సత్యనారాయణ,తూము శ్రీనివాస్‌రెడ్డి,ఆగిరి సత్యం,జాకీర్,సత్తూర్ సురేష్‌గౌడ్,గొడుగు వెంకటరాజు,ఎండి సలీం,ఎండి జహంగీర్, యాదిరెడ్డి ఇతర నాయకులు ఉన్నారు.

## మర్రిపల్లిలో గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం ప్రారంభం

### పశువులకు రోగాలు రాకుండా ముందస్తుగా టీకాలు వేయించాలి : జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బి. జ్ఞానశేఖర్



పాడి పరిశ్రమ అభివృద్ధి పట్ల రైతులకు వివరిస్తున్న జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి జ్ఞానశేఖర్



శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ సత్తు భూపాల్ రావు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** గ్రామాల్లో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే పాడి పశువుల పెంపకం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని,పశువులకు రోగాలురాకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బి. జ్ఞానశేఖర్ సూచించారు. శుక్రవారం మండలంలోని మర్రిపల్లి గ్రామంలో నాగర్ కర్నూల్ జిల్లా పశు సంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి సంస్థ మహబూబ్‌నగర్ వారు సంయుక్తంగా గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ సత్తు భూపా ల్ రావు అధ్యక్షతన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారిజ్ఞానశేఖర్ మాట్లాడుతూ పశువులకు రోగాలు రాకుండా ముందుగా టీకాలు వేయించాలని,పాల ఉత్పత్తి పెంచడానికి నూతన పశుగ్రాసాలని పెంచాలని, దాన,మినరల్ మిక్సర్ వాడాలని అదే విధంగా లింగా నిర్ధారిత వీర్యంద్వారా కృత్రి మ గర్భాధారణ చేయించి ఆడ దూడలని పొందడం ద్వారా పాడి పశువుల సంఖ్య పెరుగుతుందనిఆయన వివరించారు. పాడి పశువుల కు సకాలంలో గర్భకోశ వ్యాధి పరీక్షలు వాటికితగిన చికిత్స చేయించి సరైన పోషణ ఉంటే సకాలంలో ఎదకు వచ్చి చూలు కట్టే అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు. పాడి పశువుల యజమాన్య పద్ధతుల గురించి పశువైద్యాధికారి డా. ప్రవీణ్‌కుమార్ రైతులకు వివరించారు.ఈ శిబిరంలో నాగర్ కర్నూల్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి జ్ఞానశేఖర్, గ్రామ సర్పంచ్ సత్తు భూపాల్ రావు, స్థానిక పశు సంవర్ధక శాఖ వైద్య అధికారి డా. ప్రవీణ్‌కుమార్, డా.బుచ్చమ్మ, డా. అనిల్, ఉపసర్పంచ్ మద్దెలబండ కొండల్, సిబ్బంది పొట్టల శ్రీనివాసులు, ఓఎస్ హబీబ్, మీరాజ్, గోపాల మిత్రులు కొట్టే తిరుపతయ్య, అంజయ్య, శ్రీను, గోపాల మిత్రసుపర్ వైజర్‌గట్టు మురళీధర్‌రెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

## వనపర్తి మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరాలి

### బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి కొండోజు గోపినాథ్



వార్డు ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్న బిజెపి అభ్యర్థి కొండోజు గోపీనాథ్

**వనపర్తి, ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ పార్టీ ప్రచారాలు జోరుగా జరుగుతున్నాయి. అందులో భాగంగా వనపర్తి మున్సిపాలిటీలోని 13 వ వార్డులోని బీజేపీ బలపరిచిన అభ్యర్థి కొండోజు గోపీనాథ్ ప్రచారానికి అపూర్వ స్పందన లభిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేయడానికి తను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలు తీవ్ర వ్యతిరేకత చూపిస్తూ అనుకూలమైన స్థానాలను ఓట్లను అధికార పార్టీకి దక్కకుండా చేశారని గుర్తు చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా అధికార కాంగ్రెస్‌పార్టీకి చుక్కలు చూపించే సమయం ఆసన్నమైందని అయన అన్నారు.ప్రజలు అధికారకాంగ్రెస్ పార్టీపై తిరుగుబాటు బావుట ఎగరవేస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచించి నట్టేట ముంచడానికి ఎలాంటి హామీలు ఇవ్వకుండా మేనిఫెస్టో ప్రకటించకుండా ప్రచారంలో కాపీ పేస్టింగ్, రికార్డింగ్‌లు హోర్డింగ్‌లు,కరపత్రాలు, ఆటోల ద్వారా హామీలను అన్ని పార్టీలు ఒకే రీతిలో ప్రచారం చేయడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికలలో పదవుల కోసం పాకులాడుతూ ప్రజా సమస్యలను పట్టించుకోని నాయకులను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని వార్డు అభివృద్ధి జరగాలంటే కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బీజేపీ ని గెలిపించాలని ఆయన కోరారు.

## మహిళా సమైఖ్య భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎఇ

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతలలో బిసి కాలనీ తూర్పులో నూతనంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంమంజూరైన గ్రామమహిళా సమైఖ్య భవననిర్మాణ పనులను శుక్రవారం పంచాయతీరాజ్ ఏఈ మహేష్ పరిశీలించారు. పనుల్లో నాణ్యత లోపించకుండా వేగవంతంగాపూర్తి చేయాలనిపూర్తి చేయాలనిసూచించారు. పంచాయతీ రాజ్ ఎఇ మహేష్‌తో పాటు గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు ఉన్నారు.



ఉప్పునుంతలలో గ్రామ మహిళా సమైఖ్య భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎఇ, సర్పంచ్

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు

**నారాయణపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ సౌకర్యం మున్సిపల్ ఎన్నికలడ్యూటీలో ఉన్న పిఓలు, ఓపిఓలు, జోనల్ ఆఫీసర్లు, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి రూట్ ఆఫీసర్లు తదితరులకు అందుబాటులో ఉండనుంది. కోస్గి, మద్దూర్, నారాయణపేట, మక్తల్ మున్సిపాలిటీల పరిధిలో ఓటు నమోదు కలిగిన ఉద్యోగులు మాత్రమే ఈఫెసిలిటేషన్ సెంటర్లను వినియోగించుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఫిబ్రవరి 7,8 తేదీల్లో సంబంధిత మున్సిపాలిటీ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయి. ఓటు వేయడానికి హాజరయ్యే ఉద్యోగులు నింపబడిన ఫారం, ఎన్నికల విధి నియామక లేఖ, ఓటరు గుర్తింపు కార్డు ఐడెంటిటీ కార్డు తో పాటు ప్రభుత్వగుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించిన వారు సాధారణపోలింగ్ రోజైన ఫిబ్రవరి 11న మళ్లీ ఓటు వేయడానికి అనుమతి ఉండదని అధికారులు హెచ్చరించారు. మరిన్ని వివరాల కోసం సంబంధిత మున్సిపల్ కమిషనర్ లేదా పోస్టల్ బ్యాలెట్ నోడల్‌అధికారిని సంప్రదించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారిగా జిల్లా వ్యవసాయ కార్యాలయానికి చెందినజాన్‌సుధాకర్‌ను నియమించినట్లు అధికారులు తెలిపారు.

## మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

**మద్దూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** మద్దూరు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఈ నెల ఫిబ్రవరి 18, 2026 నుంచి ప్రారంభించనున్నట్లు మండలమహిళా సమాఖ్య ఏపీఎం కృష్ణవేణి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం 30 రోజుల పాటు కొనసాగు తుందని, శిక్షణ పొందే మహిళలకుఉచిత భోజనవసతి కూడా కల్పించనున్నట్లు ఆమె వెల్లడించారు. మద్దూరు, కొత్తపల్లి మండ లాలకు చెందిన మహిళలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శిక్షణ పూర్తిచేసినమహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడి,ఆర్థికంగా స్వావలంబన సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ శిక్షణకు అర్హతలు:10వ తరగతి చదివి ఉండాలి (పాస్‌లేదా ఫెయిల్ అయినా సరే), మహిళా సంఘంలో సభ్యురాలై ఉండాలి, వయస్సు 18 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి,వైట్ రేషన్‌కార్డు కలిగి ఉండాలి. అలాగే ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసిన మహిళలకుప్రథమ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.అర్హత కలిగిన మహిళలు ఈ ఉచిత టైలరింగ్ శిక్షణకు దరఖాస్తు చేసు కొని స్వయం ఉపాధి అవకాశాలు పొందాలని ఏపీఎం కృష్ణవేణి విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 8790990608.

## ఆర్‌బీఐ సౌజన్యంతో విడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అవగాహన కార్యక్రమం

**నారాయణపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** ఆర్‌బీఐ సౌజన్యంతో విడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ కౌన్సిలర్ వెంకటేష్ గౌడ్ పేట మండలంలో మహిళలకు కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలు, సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజనతో పాటు బ్యాంకింగ్ వ్యవస్థపై మహిళలకు క్లుప్తంగా వివరించారు. సైబర్ మోసాల నుంచి ఎలారక్షించుకోవాలో కూడాతెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐకెపిసిసి సుమతి,వివోఏ నవనీతతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ఉచిత ఫౌండేషన్ కోర్సు శిక్షణకు దరఖాస్తుల గడువు పొడిగింపు

**గద్వాల ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ ఎస్సీ స్టడీ సర్కిల్ లో స్టేట్ సర్వీసెస్, బ్యాంకింగ్, ఎస్ఎస్ సి, ఆర్ ఆర్ బి ఉద్యోగాలలో ప్రతిభ చాటేందుకు ఇచ్చే ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సు శిక్షణకు అర్హులైన నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు గడువును ఈ నెల 22 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత మరియు స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్‌ఒక ప్రకటనలో తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ,బీసి మరియు మైనారిటీ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థులు వెబ్సైట్‌నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి మార్చి 1వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. పరీక్షలో ప్రతిభ చాటి ఎంపికైన వారికి 5 నెలల పాటు ఉచిత హాస్టల్ వసతి, భోజనవసతి, స్టడీ మెటీరియల్‌తో పాటు ఉచిత శిక్షణఉంటుందని తెలిపారు.వివరాలకు 8977340006 నంబర్ సంప్రదించాలని కోరారు.

## మక్తల్‌లో ముమ్మర ప్రచారం



ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల్లో సందర్భంగా మఖ్తల్‌మున్సిపాలిటీ పలు 3వ వార్డులలో బిఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి జుట్లశంకర్‌కి మద్దతుగా ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటువేసి జుట్లశంకర్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా మక్తల్ పట్టణంలో అన్ని వార్డులలో ముమ్మరంగా ప్రచారం చేస్తూ ప్రజలకు కారు గుర్తుకు ఓటేసి కౌన్సిలర్లను పెద్ద ఎత్తున గెలిపించాలని మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి అన్నారు. తనతో పాటు పాటు మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహా గౌడ్, బండారి ఆనంద్,బిఆర్ఎస్ ఎలిగండ్ల బాలప్ప, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**బాలానగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** బాలానగర్ మండల పరిధిలోని గంగాధర్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవారం గ్రామానికి చెందిన 25 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి మాజీఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. లక్ష్మారెడ్డి వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలు

# చెంచు సంప్రదాయాలతో బౌరపూర్ జాతరను ఘనంగా నిర్వహించాలి

- ఫిబ్రవరి 14 నుంచి మూడు రోజుల పాటు బౌరపూర్ జాతర
- జాతర ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి
- గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** చెంచు గిరిజనుల సాంప్రదాయ బద్ధంగా ప్రతి సంవత్సరం నిర్వహించే బౌరపూర్ జాతరను ఈ ఏడాది ఫిబ్రవరి 14,15,16 తేదీల్లో మూడు రోజులపాటు ఆధ్యాత్మికంగా, దైవికంగా, అన్ని నిబంధనలు పాటిస్తూ ఎక్కడాఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు సూచించారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల్ల దట్టమైన అటవీ లోతట్టు ప్రాంతంలో ప్రకృతి ఒడిలో మధ్య వెలిసిన లింగాల మండల పరిధిలోని అప్పాపూర్ గ్రామ పంచాయతీ బౌరాపూర్ వద్ద గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే చెంచుల ఆరాధ్య దైవమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి నిర్వహించే కళ్యాణ మహోత్సవం, చెంచు జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, చెంచు పెద్దల, జిల్లా అటవీశాఖ అధికారి రేవంత్ చంద్రతో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జాతరకు వచ్చే



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 15వ తేదీన జరగనున్న జాతర రథోత్సవం సందర్భంగా ఆదివాసీ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆదివాసీ పూజారులతో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. భక్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా జాతర ప్రాంగణం అంతటా తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని,ముఖ్యంగా మిషన్ భగీరథ అధికారులు తాగునీటి సరఫరా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య సిబ్బందితో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతరకు వచ్చే చెంచు ప్రజలకు సరిపడే విధంగాభోజన వసతులు కల్పించాలని కలెక్టర్ డిటిడిఓను ఆదేశించారు. అలాగే పారిశుధ్యం, వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జాతర ప్రాంగణంలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. భక్తులకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, భద్రత దృష్ట్యా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతర పర్యవేక్షణ కోసం అన్నిశాఖల అధికారులతో నోడల్ఆఫీసర్లను నియమించామని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులు సంతృప్తి చెందేలా ఏర్పాట్లు చేయాలని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే చెంచు భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చెంచు నాయకులుపలు అంశాలనుజిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా,కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, పిఓ ఐటీడీఏ మేనేజర్ జాఫర్, వివిధ శాఖల జిల్లా అధికారులు అప్పా పూర్ పెంట గ్రామ సర్పంచ్ శివమ్మ, చెంచు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్‌లో సత్తా చాటాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్లావత్ శ్రీనివాస్ నాయక్**



టీ షర్టులు అందజేస్తున్న దృశ్యం

**రాజాపూర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రం సమీపంలోని పెద్దాయపల్లివద్ద కొనసాగుతున్న సేవాలాల్ బంజారా ప్రీమియర్ లీగ్ సీజన్ 4లో సింగమ్మగూడబి టీం విజయం సాధించాలని మాజీ ఎంపీటీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్లావత్ శ్రీనివాస్ నాయక్ ఆకాంక్షించారు. సేవాలాల్ బంజారా ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులకు శుక్రవారం టీషర్ట్స్ ను ఆయన అందజేశారు.ఈటోర్నమెంట్లో సింగమ్మగూడ బిటీం క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి సేవాలాల్ బంజారా ప్రీమియర్ లీగ్‌సీజన్ 4టోర్నమెంట్లో విజేతలుగా నిలవాలని విస్లావత్ శ్రీనివాస్‌నాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో సింగమ్మగూడ గ్రామ ఉపసర్పంచ్ జెమిని బుగ్యానాయక్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## గద్వాల మున్సిపాలిటీపై గులాబీ జెండా రెపరెపలాడించాలి

**బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు**



**గద్వాల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** గద్వాల మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరాలని గద్వాల నియోజక వర్గ బిఆర్‌యస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 18,19 వ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గద్వాల పట్టణంలోనీతివంతమైన పాలన కెసిఆర్ ప్రభుత్వం హయాంలో అందించామని, రోడ్ల విస్తరణ,అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు,విశాలమైన క్రీడా మైదానం,24గంటల మంచి నీటి సదుపాయం కల్పించామని,మరోసారి సుపరిపాలన కావాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రోళ్ల వెకిలి చేష్టలు,అవమానాలు ఎదుర్కొని కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని కొనియాడారు. సంక్షేమ పథకాలు అమలులో కెసిఆర్ దేశంలోనే చరిత్ర సృష్టించారని రైతు బంధు,రైతు బీమా,కళ్యాణ లక్ష్మీ కెసిఆర్ కిట్టు, కంటి వెలుగు,బతుకమ్మ చీరలు,ఆసరా పింఛన్లు విద్యార్థులకు విద్యా బరోసాఅందించి సంక్షేమంలో ,అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని, కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలంటే మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ యస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచారంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

**భూత్పూర్,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో నాలుగు,తొమ్మిదో వార్డులలో బీఆర్ఎస్ పార్టీలు దూసుకుపోతున్నాయి.ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థులు గడ్డం ప్రేమ్‌కుమార్(నాల్గోవార్డు),సంధ్యా లావుడ్య(తొమ్మిదోవార్డు) ప్రచారంలో ముందంజలో ఉన్నారు.తొమ్మిదోవార్డు,నాల్గోవార్డులలో కారు దూసుకుపోతోంది.తొమ్మిదోవార్డు కౌన్సిలర్ అభ్యర్థి సంధ్యా లావుడ్య ఇంటింటి ప్రచారం చేస్తూ కౌన్సిలర్‌గా గెలిపిస్తే మున్సిపాలిటీలో ఏరిపారేసినట్లుగా ఉన్న బీసీ కాలనీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని వార్డు ప్రజలకు హామీఇచ్చారు.తొమ్మిదోవార్డులో ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,ఎండి ఫసియోద్దిన్,ఎండి యాసిన్,ఎండి ఆహ్మద్,సత్తూర్ అశోక్‌గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.ఇదేవిధంగా నాల్గోవార్డు ఇందిరానగర్‌కాలనీ,ఎస్సీకాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం ప్రేమ్‌కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే నాల్గోవార్డు అభివృద్ధికి కృషిచేస్తానని అభ్యర్థి గడ్డం ప్రేమ్‌కుమార్ అన్నారు.ప్రేమ్‌కుమార్ వెంట పార్టీ మండల అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటుపార్టీ నాయకులు టి మురళిధర్‌గౌడ్,సత్తూర్ నారాయణగౌడ్,సత్తూర్ తిరుపతయ్యగౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్,గడ్డం రాములు,గొడుగు వెంకటరాజు, రాజుగౌడ్,సత్తూర్ రాకేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీజమ్ములమ్మ ఆలయానికి వెండి కిరీటం బహుకరణ


ఆలయ అధికారికి వెండి కిరీటం అందజేస్తున్న భక్తుడు

**గద్వాల ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** శ్రీజమ్ములమ్మ, పరశురామ స్వామి దేవస్థానానికి భక్తుడు వెండి కిరీటం బహుకరించారు. గద్వాల్ పట్టణానికి చెందిన నర్మదా రాజశేఖర్‌రెడ్డి సుమారు 700 గ్రాముల బరువుగల మిశ్రమ వెండి కిరీటమును శుక్రవారం శ్రీ జమ్ములమ్మ అమ్మవారి ఆలయ కార్యనిర్వాక అధికారి ఆర్.పురేందర్ కుమార్‌కు అందజేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**రాజాపూర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** రాజపూర్ మండలం కుచ్చర్కల్ గ్రామానికి చెందిన ఒడిత్యాల నరసింహులు గౌడ్ (80) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన యువనేత ఆర్. సుజిత్ చంద్రారెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తము కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని సుజిత్ చంద్ర యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్.మనోహర్‌రెడ్డి, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి మల్లేష్, ఎం.శివలింగం, వి.ప్రభాకర్ చారి, జయ శ్రీనివాస్, కరుణాకర్, వి. కాంత్ గౌడ్, జి కృష్ణయ్య ఎం. శేఖర్,మాజీసర్పంచ్ యాదగిరి,వై.నరసింహులు, ఎం. యాదయ్య, ఎండి రియాజ్, ఎండి యూసూఫ్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పాలనతోనే మహబూబ్‌నగర్ నగరానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు జరుగుతున్న ఎన్నికలను పురస్కరించుకుని దివిటిపల్లి, వీరన్న పేట ప్రాంతాల్లో నిర్వహించినఎన్నికల ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్‌తో కలిసి పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. నగర అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని బలపరచాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు. అంతకుముందు దివిటి పల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, ఇంటింటి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాషెద్ ఖాన్, అనుప ఆంజనేయులు, మురళి, ఇద్రిస్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** మండలంలోని తిరుమల పూర్ గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీపథకం కింద మంజూరైనరూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ మహిళ సమైఖ్య భవనానికి గ్రామ సర్పంచు బరిగెల శ్రీకాంత్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బరిగెల శ్రీకాంత్, ఉప సర్పంచ్ రేణయ్య యాదవ్, ఐకెపి సిసి పద్మ, పంచాయతీ కార్యదర్శినాగేష్‌నాయక్,సదనందా చారి,రాఘవరెడ్డి, పంచాయతీరాజ్ వర్క్ ఇన్స్పెక్టర్ సైదారావు,వార్డు సభ్యులలు గుడి భీమయ్య, మాడుగుల చిట్టెమ్మ, మంజుల రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షుడుశ్రీనివాసులు,మహిళా సమాఖ్య సభ్యురాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**మంజూరు 19, భూమి పూజ 10 : పంచాయతీ రాజ్ ఎఇ మహేష్**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 19 గ్రామాలలో గ్రామ మహిళ సమైఖ్య భవనాలకు నిధుల మంజూరైనట్లు పంచాయతీరాజ్ ఏఈ మహేష్ వివరించారు. ఇప్పటి వరకు 10 గ్రామపంచాయతీ లలో గ్రామ మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి ఆయా గ్రామాల సర్పంచుల సహకారంతో భూమి పూజ చేసి పనులు ప్రారంభించినట్లు ఏఈ వివరించారు. పనులు ప్రారంభమైన గ్రామాలు అయ్య వారి పల్లి, పిరట్వాన్ పల్లి, సూర్య తండా, సిబి తండా, పెనిమిళ్ళ, తిరుమల పూర్, కంసానిపల్లి, తిప్పాపూర్, ఉప్పునుంతల, దేవదారి కుంట తండా లో నిర్మాణ పనులు ప్రారంభించినట్లు ఎఇ వివరించారు. మిగిలిన గ్రామాల్లో త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు వివరించారు.

## భక్తిశ్రద్ధలతో యజ్ఞ మహోత్సవం



**బాలానగర్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** బాలానగర్ మండల పరిధిలోని మోతీ ఘనపూర్ గ్రామంలో శివాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగాయజ్ఞ మహోత్సవం,శివపార్వతుల కళ్యాణం భక్తిశ్రద్ధలతో జరిపించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ, సాయంత్రం శివపార్వతుల పల్లకి సేవ కార్యక్రమంనిర్వహించారు. శివాలయ బ్రహ్మోత్సవాల కార్యక్రమంతోఊరిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమాలలో గ్రామసర్పంచ్ రాజు,కొప్పుల ప్రతాప్‌రెడ్డి, పరశ రాములు, యాదిరెడ్డి, ఆలయ ధర్మకర్త యశోదమ్మ, పురుషోత్తం రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్దూరులో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

**మద్దూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగుల కోసం మద్దూరు మున్సిపాలిటీలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు.ఎన్నికల డ్యూటీలో ఉన్న పిఓలు, ఓపిఓలు, జోనల్ ఆఫీసర్లు, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, రూట్ ఆఫీసర్లు ఈ సెంటర్ ద్వారా తమ ఓటు వినియోగించుకోవచ్చన్నారు. ఈ సదుపాయం మద్దూరు మున్సిపాలిటీలో ఓటు నమోదు ఉన్న ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ఫిబ్రవరి 7,8 తేదీల్లో సంబంధిత మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ సెంటర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఓటు వేయాలంటే ఫారంఎన్నికలనియామక లేఖ, ఎపిక్‌కార్డ్,ప్రభుత్వ ఐడీ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన ఉద్యోగులు ఫిబ్రవరి 11న జరిగే సాధారణ పోలింగ్‌లో ఓటు వేయలేరని స్పష్టం చేశారు.

## నర్వ తహసీల్దార్‌గా ట్రైనీ కలెక్టర్ కె. ప్రణయ్ కుమార్



**నర్వ, ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** నర్వ తహశీల్దార్‌గా ట్రైనీ కలెక్టర్ కె.ప్రణయ్ కుమార్ శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. నర్వ మండల అభివృద్ధి లో భాగంగా ఈ నెల 6వ తేదీ నుండి మార్చి 11వ తేదీ వరకు 5 వారాల పాటు నర్వ మండల తహశీల్దార్ గా నియమించడం జరిగింది. శుక్రవారం నర్వ తహశీల్దార్ కార్యాలయంలో ఆయన భాద్యతలు స్వీకరించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నర్వ మండలంలో మౌలిక వసతుల పర్యవేక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తాన్నారు. శనివారం నర్వ మండల పరిధిలోని జంగం రెడ్డి పల్లి గ్రామంలో భూముల సర్వేలో భాగంగా నిర్వహించే గ్రామసభలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఐదు వారాల వ్యవధిలో మండల పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మండల అధికారులు,కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. నర్వ మండల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్నారు.

## మున్సిపల్ ఎన్నికల లెక్కింపు కేంద్రాల పరిశీలన

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** జిల్లాలో ఈనెల 11న మున్సిపాలిటీలకు జరగనున్న రెండవ సాధారణ ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్‌లు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్స్, ఎన్నికల అనంతరం ఈ నెల 13న లెక్కింపుకు సంబంధించి లెక్కింపు కేంద్రాలను పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేసారు. లెక్కింపు కేంద్రాల ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సాధారణ పరిశీలకులు కాత్యాయని దేవితో కలిసి పరిశీలించారు. పాలమూరు యూనివర్సిటీ డిపార్టుమెంట్ ఆఫ్ ఫిజికల్ఎడ్యుకేషన్,స్పోర్ట్స్ కాంప్లెక్స్ భవనంలో మహబూబ్‌నగర్ కార్పొరేషన్, దేవరకద్ర మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు, ఫార్మాసూటికల్ కళాశాల భవనంలో భూత్పూర్ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. కౌంటింగ్ కేంద్రాలలో కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, సాధారణ పరిశీలకులు సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల లెక్కింపుకు సంబంధించి అన్ని


ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

ఏర్పాట్లు చేయాలని లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.లెక్కింపుకుసంబంధించిన అన్ని రకాల సామాగ్రిలను ముమ్మందుగా సమకూర్చాలని లెక్కింపుకు వచ్చే ఉద్యోగులు అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా బారికేడింగ్,టేబుల్స్ ఏర్పాట్ల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ మురళీ మోహన్ రెడ్డి,అర్బన్ తహశీల్దార్ ఘన్సీ రాం ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి నిర్మాణ పనులలో వేగం పెంచండి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణ సమీపంలో 916/2, 917/2 సర్వే నంబర్ లోని పదెకరాల ప్రభుత్వ స్థలంలో రూ.34 కోట్ల వ్యయంతో చేపట్టిన 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. 5బ్లాకుల్లో చేపట్టాల్సిన నిర్మాణ పనులు ప్రస్తుతం మూడు బ్లాకుల వరకే కొనసాగుతున్నాయని, మిగతా రెండు బ్లాకుల పనుల్లో వేగం పెంచాలన్నారు.మైల్డ్ స్టోన్ ప్రకారం నిర్మాణ పనులు జరగాలని,ఆస్పత్రి భవన నిర్మాణ నమూనా ప్లాన్‌ను ఆమె పరిశీలించారు. డిసెంబర్ నెలాఖరు నాటికి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. అనంతరం మక్తల్ మండలం గొల్లపల్లి శివారులో ఇటీవలే మంత్రి వాకిటి శ్రీహరి భూమిపూజ చేసి ప్రారంభించిన రూ.200 కోట్ల వ్యయం


నూతన ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

గల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని ఆమె పరిశీలించారు.నిర్మాణ పనులను తొందరగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎంఎస్ఐడిసి ఈఈ వేణుగోపాల్, మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, ఏఈ సాయి మురారి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ది దోపిడీ పాలసీ.. ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదు

- కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో గణనీయమైన అభివృద్ధి
- దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూధన్‌రెడ్డి

**భూత్పూర్,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలకులు రాష్ట్రాన్ని పూర్తిగా దివాళా తీయించారని,బీఆర్ఎస్ అవినీతిని అంతమొందించి గత ఎన్నికల్లో ప్రజలు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్‌కు పట్టం కట్టారని,అవినీతి బీఆర్ఎస్‌ను ఈ మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే జీఎంఆర్ పార్టీ అభ్యర్థులు,నాయయులుతో కలిసి భూత్పూర్ మున్సిపాలిటీలోని పదివార్డులలో విస్తృత ప్రచారం,రోడ్‌షో నిర్వహించారు.ఎమ్మెల్యే వెంట పట్టణ కాంగ్రెస్ అభ్యర్థి లిక్కి నవీన గౌడ్‌తో పాటు కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ముడావత్ బాలకోటి(బాలు) ఉన్నారు.ఎమ్మెల్యే జీఎంఆర్ పార్టీ అభ్యర్థులు ముడావత్ మాధురి,నిమ్మల అన్నపూర్ణ,పాల్యావత్ లాల్య,గడ్డం సాయిప్రసాద్,కెంద్యాల పద్మ,కెంద్యాల మశ్చందర్,శ్రీదేవి, ముడావత్ బాలకోటి(బాలు),చంద్రకళ,లిక్కి సూర్యకళలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎమ్మెల్యే జీఎంఆర్ ఒకటోవార్డు సిద్దయ్యపల్లి,డబుల్‌బెడ్ ఇళ్లు,రాందాస్‌తండాలలో,రెండోవార్డు శేర్పల్లి,నర్సింగాపూర్‌తో పాటు తండాలు,మూడో వార్డు గోప్లాపూర్ మరికొన్ని తండాలు,నాల్గోవార్డు ఇందిరానగర్‌కాలనీ,ఎస్సీ కాలనీ, ఐదు,ఆరు,ఏడు,ఎనిమిది వార్డులు అమిస్తాపూర్,సారిక టౌన్‌షిప్ లలోను,తొమ్మిదివార్డు భూత్పూర్ బీసీ కాలనీ,పదోవార్డు ఓల్డ్ భూత్పూర్‌లలో విస్తృతంగా పర్యటించి రోడ్‌షో నిర్వహించారు.ఈ సందర్భంగా పదోవార్డు రోడ్‌షోకు హాజరైన అశేష జనానుద్దేశించి


భూత్పూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్ఎస్ నాయకులు,ఎమ్మెల్యేలు దోచుకో..దాచుకో అన్న పాలసీమీద పనిచేసి కోట్లుగడిస్తూ ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ప్రజలు మెచ్చేవిధంగా సీఎంరేవంత్‌రెడ్డి పాలనను సాగిస్తున్నారని అన్నారు.పేదలను ఆదుకునేందుకు ఉచిత విద్యుత్తు, సబ్సిడీపై గ్యాస్ సిలెండర్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైనవారికి రేషన్‌కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,మహిళలకు వడ్డీలేని రుణాలు వంటి బృహత్తర పథకాలను అమలు చేస్తూ అనతి కాలంలోనే అందరి మన్నల్ని పొందారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మలిశెట్టి వెంకటేష్,మాసగౌడ్,పల్లె రాంరెడ్డి,తారునాయక్, కోరె పవన్, ఆనంద్‌రెడ్డి, సంజీవరెడ్డి, కొండన్న, పులగుర్ల మల్లేష్, లిక్కి విజయ్‌గౌడ్, లిక్కి రాజేష్‌గౌడ్, తిరుపతిరెడ్డి,ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పనులకు రాష్ట్ర మంత్రుల శంకుస్థాపనలు!

**మహబూబ్‌గర్ ఎంపీ డీకే అరుణ**

**ఆత్మకూర్ ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నిధులు సమకూర్చిన పనులకు సైతం రాష్ట్ర మంత్రులు మేమే నిధులు ఇచ్చామంటూ శంకుస్థాపనలు చేయడం ఎంతవరకు సమంజసమని మహబూబ్నగర్ పార్లమెంట్‌సభ్యురాలు డీకే అరుణమ్మ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో ఎంపీ అరుణమ్మ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీకి మూడు కోట్లనలభై లక్షల నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తే రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి తనకు కనీస సమాచారంఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వ నిధులు సమకూర్చిందంటూ కొబ్బరికాయలు కొట్టడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నట్లుగా ఎంపీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలంటే ప్రస్తుతం జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని ఆత్మకూరు మండలం నుంచి తాను ఎంపీగా గెలిచేందుకు 1750ఓట్ల మెజార్టీ సమకూర్చాలని అదే విధంగా మున్సిపాలిటీ ఎన్నికల్లో సైతం పదికి పది మున్సిపల్ కౌన్సిలర్లను గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వంతో పోరాడి తాను నిధులు సమకూర్చి ఆత్మకూరుపట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎంపీ అన్నారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో ప్రజా ప్రభుత్వముగా చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రజలకు అనేక హామీలు గుర్తించి ప్రస్తుతం హామీలు అమలు చేయలేక పనికిరాని మాటలతో కలయాపన చేస్తున్నాడని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గుర్తించి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్


రోడ్ షోలో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రానికి లక్షల కోట్ల నిధులు వెచ్చించిన కేంద్రం అభివృద్ధి పథంలో దూసుకుపోయే విధంగా చీరలు చేపట్టాలంటూ రాష్ట్రానికి సూచించినప్పటికీ కనీసం రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాల్సిన 40 నిధులను కూడా జమ చేయకుండా కలయాపన చేయడమే రాష్ట్ర ప్రభుత్వం పనిగా పెట్టుకుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సఖ్యతగా మెలిగి అభివృద్ధి చేపట్టేందుకు కృషి చేయాలని లేని పక్షంలో ప్రజలే తగిన విధంగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. ఆత్మకూరులో నిర్వహించిన రోడ్ షోలో ప్రతి వార్డుల్లో తిరుగుతూ వార్డు కౌన్సిలర్లు గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఎంపీ కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మీకాంత్ ఒడ్డి, ఆత్మకూరు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ తదితరులతో పాటుగా పలురు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

◆ దేశం కోసం ధర్మం కోసం బిజెపిని గెలిపించండి
◆ 21వ డివిజన్ అభ్యర్థి గూండా సంతోష్



ప్రచారం నిర్వహిస్తున్న 21వ డివిజన్ అభ్యర్థి గూండా సంతోష్

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** బిజెపితోనే అభివృద్ధి సాధ్యం అని, మున్సిపల్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించి మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్ పీఠం బిజెపి కైవసం చేసుకునేలా ప్రతి ఒక్కరం మద్దతు పలకాలని 21వ డివిజన్ కార్పొరేటర్ బిజెపి అభ్యర్థి గూండా సంతోష్ అన్నారు. కేంద్రంలో బిజెపి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో అందుతున్నాయని పేర్కొన్నారు. దేశం కోసం ధర్మం కోసం బిజెపికి ఓటు వేసి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సహకారంతో తన డివిజన్‌ను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్తానని సంతోష్ తెలిపారు. మహబూబ్నగర్ అభివృద్ధికి వందల కోట్ల రూపాయల కేంద్రం నుంచి నిధులు మంజూరు అయ్యాయన్నారు. యూనివర్సిటీకి 100 కోట్లు, ట్రిబుల్ ఐటీ, కేంద్రీయ విద్యాలయం లాంటి ఎన్నో అద్భుతమైన పథకాలను అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రం నిధులతోనే సాధ్యమైంది అన్నారు. డివిజన్లో పెద్ద ఎత్తున యువకుల నుంచి మహిళల నుంచి మేధావులు విద్యావేత్తల నుంచి తనకు సంపూర్ణ మద్దతు లభిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. గత రెండు దశాబ్దాలకు పైగా తన కుటుంబ సభ్యులు ప్రజాసేవకే అంకితం అయ్యామని, తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజా సంక్షేమానికి పాటుపడతానని హామీ ఇచ్చారు.

# ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశా..

◆ మరొకసారి అవకాశం ఇవ్వండి డివిజన్‌ను నెంబర్ వన్ చేస్తా
◆ బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి లక్ష్మీ ప్రియ రామాంజనేయులు



ప్రచారంలో తనకు మద్దతుగా వందలాదిగా వెంట నడుస్తున్న డివిజన్ ప్రజలు

**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడవ వార్డులో ఐదేళ్లలో కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులు చేపట్టామనిమరొక్కసారి అవకాశం ఇవ్వాలని డివిజన్లో కార్పొరేషన్ లోనే నెంబర్ వన్‌గా చేస్తానని 3వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి లక్ష్మీప్రియ రామాంజనేయులు తెలిపారు. గత రెండు రోజుల కిందట బిజెపి జాతీయఅధ్యక్షుడు నితిన్‌నబీన్ సిన్హా రావడంతో పట్టణంలో బిజెపిలో మరింత జోష్ పెరిగినట్లు తెలిపారు. తాను కార్పొరేటర్ గా గెలిచాక రానున్న ఐదేళ్లలో పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్, యువకులకు జిమ్, లైబ్రరీ, డివిజన్లో ప్రతి గల్లీలోఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ హైమాస్ట్ లైట్లు, నిత్యం తాగు నీటి సరఫరా, పారిశుద్ధ్య పనులు, ఆంజనేయ స్వామి ఆలయానికి రావడానికి వాగుపై బ్రిడ్జిలాంటిఅనేక కార్యక్రమాలనుచేపట్టనున్నట్లు ప్రజలకు అడుగడుగునా హామీ ఇస్తూ ముందుకు కదులుతున్నారు. డివిజన్ తనకు వేసే ప్రతి ఓటు దేశానికి వేసినట్లేనని మోడీకి వేసినట్లేనని కాబట్టి దేశ ప్రగతి మన వార్డు నుంచే ప్రారంభం అవుతుందని దేశం కోసం ధర్మం కోసం తన వాడు అభివృద్ధి కోసం గెలిపించాలని కోరారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ లో 30కి పైగా బీజేపీ సీట్లు మేయర్ పీఠాన్ని చేజిక్కించుకోవడానికి తమంత సిద్ధంగా ఉన్నామని అందుకు తనకు ఓటు వేసి గెలిపించి ముందుకు నడిపించాలని కోరారు.

# ఎర్రజెండాను గెలిపించండి



సిపిఐ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేస్తున్న గొంగళ్ల రంజిత్ కుమార్

**గద్వాల ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** పట్టణంలోని 30వ వార్డులో సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థి అడ్వకేట్ రమేష్‌కు నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్ మద్దతు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సుంకులమ్మ మెట్టు వీధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే జెండా ఎర్రజెండా అని,ఎర్ర జెండా పార్టీ సిపిఐ బలపరిచినఅభ్యర్థి అడ్వకేట్ రమేష్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఓటును డబ్బుకు, మద్యానికి అమ్ముకోవద్దని, మన తలరాతలు మార్చేది మన ఓటెననీ అన్నారు.అందుకే మన విలువైనఓటును ఆలోచించి వేయాలని, ప్రజల పక్షాన పనిచేసే వ్యక్తిగా, న్యాయవాది వృత్తిలో గత 16సంవత్సరాలుగా పనిచేస్తూ, ఈ వార్డు సమస్యలపై అవగాహన ఉండి,30వ వార్డు అభివృద్ధికి కోసం కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన రమేష్ గెలుపు కోసం కంకి కొడవలి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు,నాయకులు వెంకట్రాములు, రంగన్న, నవీన్, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీజమ్ములమ్మ పరశురామ స్వామి దేవాలయ తలుపులకు వెండి,ఇత్తడి తొడుగులు



వెండి తొడుగులతో మెరిసి పోతున్న అమ్మవారి ఆలయం

**గద్వాల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** శ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామి దేవాలయాలకు దాతల సహకారంతో తలుపులకు వెండి, ఇత్తడితో తయారు చేసిన తొడుగులను అలంకరించినట్లు దేవాలయం కార్య నిర్వాణాధికారి పురందరు కుమార్ తెలిపారు. శ్రీ జమ్ములమ్మ గర్భగుడి తలుపులకు వెండితో తయారుచేసిన తోడుగు, అమ్మవారి అంతరాలయం, శ్రీ పరుశు రామ స్వామి దేవాలయ తలుపులకు ఇత్తడితో తయారుచేసిన తొడుగులను అమర్చినట్లు ఆయన తెలిపారు. వెండి, ఇత్తడి తలుపులతో శ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నవని తెలిపారు.

# ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదు

- దేశ చరిత్రలో ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన బతుకమ్మ చీరలు పొలాల గట్టున రైతులు కంచెలుగా అమర్చారు
- ప్రజా ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ చీరలు మహిళా ఆత్మగౌరానికి పత్రిక
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి





ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తూడి మేఘారెడ్డి, డిసిసి జిల్లా అధ్యక్షుడు శివసేనరెడ్డి

**వనపర్తి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి పాల్గొని ప్రజలతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం పెబ్బేర్ మండల కేంద్రంలోని మున్సిపల్ 2,3,4,5,6 వార్డుల్లో ప్రచారంలో పాల్గొనిపర్యటించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు పదేండ్ల కాలంలో కల్లబొల్లి మాటలు చెప్పారు తప్ప.. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని ఆరోపించారు. బిఆర్ఎస్ నిరంకుశ పాలనతో ప్రజలను అణిచివేసి, తెలంగాణ వాదులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి హింసించారన్నారు. ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. నిరుద్యోగులకు రూ. 3500 ఉద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి వంటి అనేక హామీలు ఇచ్చి నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ చెప్పినహామీలతో బాకీకార్డ్‌పై తెలంగాణ సమాజం మాట్లాడితే బిఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పారన్నారు. పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీచెయ్యని సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వంలో రేవంత్ సర్కార్ పనిచేస్తుందన్నారు. వనపర్తి నియోజకవర్గం 3500 ఇండ్లు మంజూరు అయితే పెబ్బేరు మున్సిపాలిటీకి దాదాపుగా 600 పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన విషయాలను ప్రస్తావించారు. పెబ్బేరు సంత గత ప్రభుత్వ హయాంలో కబ్జాలకు గురైన సందర్భాలను గుర్తు చేశారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరల ఇచ్చి మహిళ ఆత్మ గౌరవానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు సంక్షోభానికి గురయ్యారని, కాంగ్రెస్ పార్టీ వచ్చి రెండు ఏండ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ నిబద్ధతతో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తోంది అన్నారు.జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో అన్ని వార్డులను గెలిపించుకొని మున్సిపాలిటీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని , రాష్ట్రంలోనే వనపర్తి ,పెబ్బేర్ మున్సిపాలిటీలు ఆదర్శవంతంగా నిలుస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సుమిత్ర, వెంకటయ్య, జములమ్మ, భాగ్యలక్ష్మి, అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు పట్టణ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, గంధం రాజశేఖర్, సురేందర్ గౌడ్, రామచంద్ర రెడ్డి, సాయిచరణ్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, యుగేందర్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకటరామిరెడ్డి, శ్రీహరి రాజు, రాజశేఖర్ రెడ్డి, పట్టణ మాజీ కౌన్సిలర్, మహిళలు,యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు యూనివర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ అవార్డు

### గణితశాస్త్ర రంగంలో విశేష పరిశోధన - విద్యా, పరిశోధనలతో ప్రత్యేక గుర్తింపు



డా. నాగరాజును అభినందిస్తున్న పియు సిబ్బంది



పిహెచ్‌డి పొందిన డాక్టర్ నాగరాజు

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగంలో గత పదిహేనేళ్లుగా అధ్యాపకుడిగా సేవలందిస్తున్న డా. నాగరాజు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. వనపర్తి జిల్లా మదనపూర్ మండలం గోపన్‌పేట్ గ్రామానికి చెందిన డా. నాగరాజు అనంతమ్మ-రాములు దంపతుల కుమారుడు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగిన ఆయన చిన్ననాటి నుంచే విద్యపై ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ప్రాథమిక విద్యను జెడ్పీహెచ్‌ఎస్ దుప్పల్లి పాఠశాలలో పూర్తి చేసి, ఇంటర్మీడియట్‌ను విజ్ఞాన్ జూనియర్ కాలేజ్, వనపర్తిలో పూర్తి చేశారు. అనంతరం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, వనపర్తిలో డిగ్రీ చదివారు. ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత విద్య వైపు అడుగులు వేస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో గణితశాస్త్రంలో పీజీ పూర్తి చేశారు.అధ్యాపకుడిగా పాలమూరు విశ్వవిద్యాలయంలో చేరిన తర్వాత బోధనతో పాటు పరిశోధన రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన డా.నాగరాజు, 2018లో సెట్‌అర్హత సాధించి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీకి అడ్మిషన్ పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్ కిషన్ గారి పర్యవేక్షణలో"కంప్యూటేషనల్ అనాలిసిస్ ఆఫ్ ఫ్లూయిడ్ ఫ్లో ఓవర్ ఏ స్ట్రెచింగ్ సర్ఫేస్ / కోన్ ఎంబెడెడ్ ఇన్ పోరస్ మీడియా" అనే అంశంపై లోతైన పరిశోధన చేశారు.ఈ పరిశోధనలో పోరస్ మాధ్యమంలో ఉన్న స్ట్రెచింగ్ ఉపరితలం లేదా కోన్‌పై ద్రవ ప్రవాహం ఎలా ప్రవర్తిస్తుందో గణిత మోడల్ల సహాయంతో విశ్లేషించారు. ముఖ్యంగా ప్రవాహ ప్రవర్తన, షీర్ స్ట్రెస్, ఉష్ణ బదిలీ లక్షణాలపై సమగ్ర అధ్యయనం చేసి, సమర్థవంతమైన ఇంజినీరింగ్, పరిశ్రమల సిస్టమ్‌ల రూపకల్పనకు ఉపయోగపడే సూచనలు అందించారు. సంబంధిత వైవా వోస్ పరీక్షను విజయవంతంగా ఎదుర్కొని పీహెచ్‌డీ పట్టాను పొందారు. డా.నాగరాజు చేసిన పరిశోధన ఫలితాలు ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక జర్నల్లలో ప్రచురితమయ్యాయి. ఈ పరిశోధనలు ఫ్లూయిడ్ మెకానిక్స్, థర్మల్ ఇంజినీరింగ్, శక్తి సమర్థత, పరిశ్రమల డిజైన్ వంటి విభిన్న రంగాలకు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.బోధనతో పాటు పరిపాలనా రంగంలోనూ ఆయన విశేష సేవలందించారు. విభాగాధిపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ విభాగ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు. అనేక సామాజిక కార్యక్రమాలు, అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించారు. సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ డా. నాగరాజు గారిని ప్రత్యేక సమావేశంలో ఘనంగా అభినందించారు. పరిశోధనలను నిరంతరం కొనసాగిస్తూ బృందాలుగా ఏర్పడి పరస్పర సహకారంతో పరిశోధనలు చేస్తే సమాజానికి దిశానిర్దేశం చేసే ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. పోరస్ మాధ్యమంలో ద్రవ ప్రవాహంపై చేసిన ఈ పరిశోధన భవిష్యత్‌లో సమర్థవంతమైన సిస్టమ్ రూపకల్పనకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి. రమేష్ బాబు, పరీక్షల నియంత్రణ అధికారి డా. ప్రవీణ, ప్రిన్సిపల్ డా. మధుసూదన్‌రెడ్డి, గణితశాస్త్ర విభాగాధిపతి సురేష్, అధ్యాపకులు డా. రవీందర్ రెడ్డి, డా. మధు, డా. రవికుమార్, డా. రామ్మోహన్, పీఆర్వో డా. గాలన్న తదితరులు పాల్గొన్నారు. వారు డా. నాగ రాజు సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

# కోట్ల కుటుంబ సభ్యుల సేవలు చిరస్మరణీయం



మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, చిత్రంలో కోట్ల కుటుంబ సభ్యులు

- 37వ వార్డుకు ప్రత్యేక అంబులెన్స్ ఇస్తానని ప్రకటించడం గొప్ప విషయం
- బిఆర్ఎస్ అభ్యర్థి కోట్ల రాణి నర్సింహులుకు మద్దతుగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రచారం

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** గత రెండున్నర దశాబ్దాలుగా కోట్ల కుటుంబ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. పేదలకు అండగా ఉండాలన్నదే బిఆర్ఎస్ సంకల్పమని అన్నారు. శుక్రవారం 37వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి రాణి కోట్ల నర్సింహులు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ కోట్ల కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమ కోసం పాటుపడతారని స్పష్టం చేశారు. మీలో ఒకడిగా ఉంటూ ఎల్లప్పుడూ మీ అందరి సంతోషం కోసం పాటుపడుతున్న రాణి కోట్ల నరసింహులు పూర్తిస్థాయిలో మద్దతు తెలియజేయాలని పేర్కొన్నారు. నా సొంత డబ్బులతో అంబులెన్స్: కోట్ల ప్రభాకర్ అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ ఎంతో ఉపయోగపడుతుందని సంకల్పంతో కేవలం 37వ వార్డుకు మాత్రమే ఉపయోగపడేలా అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచుతామని కోట్ల కుటుంబ సభ్యుడు కోట్ల ప్రభాకర్ ప్రకటించారు. తన అన్న గుండెపోటుతో మరణిస్తే అంబులెన్స్ సమయానికి రాక నానా ఇబ్బందులు పడ్డామని, మరి ఏ ఇతర కుటుంబం కూడా అలా బాధలు పడుద్దనే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి ఆశించి రాజకీయంలోకి రావడం లేదని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేయాలని సంకల్పంతోనే పోటీలో నిలిచినట్లు తెలిపారు. అందరి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని సంకల్పంతోనే ఈ వార్డుకు ప్రత్యేకంగా అంబులెన్స్ అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో ప్రజలు మద్దతు తెలియజేయాలని ఎల్లప్పుడూ అండగా ఉండి సేవ చేస్తామని తెలిపారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే సిఎం లక్ష్యం

### నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ



పలకపల్లిలో గ్రామ మహిళా సమైఖ్య భవనానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని తమిళనాడు ఏఐసీసీ పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం అచ్చంపేట మండలంలోని పలక పల్లి గ్రామంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ మహిళ సమైఖ్య భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, మహిళలు స్వయం ఉపాధి పొందడం, మహిళా సంఘాల గ్రూపుల బలోపేతానికి భవనం వేదికగా నిలుస్తుందని అన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలుస్తుంది అని, గ్రామీణ అభివృద్ధిలో మహిళ పాత్ర పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష ్యమని అన్నారు. మహిళల ఆర్థిక స్వలాభం కోసం ప్రభుత్వంపై భారం పడిన మహిళల అభివృద్ధి కోసం పాటు పడుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు మహిళల పట్ల ఆర్థిక అభివృద్ధి పట్ల ఏనాడు దృష్టి సారించ లేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గ్రామాభివృద్ధితో పాటు మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా వారిని బలోపేతం చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణతో పాటు గ్రామ సర్పంచ్‌సంతోష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడుపాల గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ జహంగీర్, వార్డు సభ్యులు రేణయ్య, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, బాల్ రెడ్డి, నారాయణ రెడ్డి,జగపతి రెడ్డి, గ్రామ మహిళా సమాఖ్య సభ్యురాలు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు



**భూత్పూర్,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో నాలుగు,తొమ్మిదో వార్డులలో బీఆర్ఎస్ పార్టీలు దూసుకుపోతున్నాయి.ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థులు గడ్డం ప్రేమ్‌కుమార్(నాల్గోవార్డు),సంధ్యా లావుద్య(తొమ్మిదోవార్డు) ప్రచారంలో ముందంజలో ఉన్నారు.తొమ్మిదోవార్డు,నాల్గోవార్డులలో కారు దూసుకుపోతోంది.తొమ్మిదోవార్డు కౌన్సిలర్ అభ్యర్థి సంధ్యా లావుద్య ఇంటింటి ప్రచారం చేస్తూ కౌన్సిలర్‌గా గెలిపిస్తే మున్సి పాలిటీలో ఏరిపారేసినట్లుగా ఉన్న బీసీ కాలనీని అభివృద్ధి పథంలో నడిపిస్తాననివార్డు ప్రజలకుహామీఇచ్చారు.తొమ్మిదోవార్డులో ప్రచా రంలో బీఆర్ ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,ఎండి ఫసియోద్దిన్,ఎండి యాసిన్,ఎండి ఆహ్మద్,సత్తూర్ అశోక్‌గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.ఇదేవిధంగా నాల్గోవార్డు ఇందిరా నగర్‌కాలనీ,ఎస్సీ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం ప్రేమ్‌కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపి స్తే నాల్గోవార్డు అభివృద్ధికి కృషిచేస్తానని అభ్యర్థి గడ్డం ప్రేమ్ కుమార్ అన్నారు.ప్రేమ్‌కుమార్ వెంట పార్టీ మండల అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటుపార్టీ నాయకులు టి మురళి ధర్‌గౌడ్,సత్తూర్ నారాయణగౌడ్,సత్తూర్ తిరుపతయ్యగౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్,గడ్డం రాములు,గొడుగు వెంకటరాజు, రాజు గౌడ్,సత్తూర్ రాకేష్‌గౌడ్ పాల్గొన్నారు.

# శ్రీశైలానికి శివస్వాములు

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** మండలంలోని వడ్డేమాన్ చిన్న వడ్డేమాన్ ఎదలాపూర్ గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని శివ స్వాములు శ్రీశైలానికి పాదయాత్రగా శుక్రవారం బయలుదేరారు వడ్డేమాన్‌లోని శివాలయంలో శివస్వాముల ఇరుముడికి ప్రత్యేక పూజలు నిర్వ హించినఅనంతరం శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం స్వామి వారికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో స్వాములు ఇరు ముడులు కట్టుకుని శ్రీశైలానికి పాద యాత్రగా బయలుదేరి వెళ్లారు. శివ దీక్షలను చేపట్టి ఒంటిపూట భోజనంతోపాటు స్వామివారి ధ్యానంలో ఉంటూ శివనామస్మరణతో నిత్యం పూజలు చేసిన శివస్వాములు శ్రీశైలం పుణ్య క్షేత్రానికి బయలుదేరారు. ఫిబ్రవరి 12న శ్రీశైలానికి చేరుకుని స్వామి వారికి ఇరుముడులుసమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు.ఈ పాద యాత్రలో పుల్లరి రాజు, దామోదర్, భాస్కర్, అశోక్, వికాస్ నరసింహ ఆయా గ్రామాల శివ స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా సమైఖ్య భవన నిర్మాణ పనుల పరిశీలన

**ఉప్పునుంతల, ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతలలో బిసి కాలనీ తూర్పులో నూతనంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంమంజూరైన గ్రామమహిళా సమైఖ్య భవన నిర్మాణ పనులను శుక్ర వారం పంచాయతీరాజ్ ఏఈ మహేష్ పరిశీలించారు. పనుల్లో నాణ్యత లోపిం చకుండా వేగవంతంగాపూర్తి చేయాలని పూర్తి చేయాలనిసూచించారు. పంచాయతీ రాజ్ ఎఇ మహేష్‌తో పాటు గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు ఉన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

**మద్దూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగుల కోసం మద్దూరు మున్సిపాలిటీలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు.ఎన్నికల డ్యూటీలో ఉన్న పిఓలు, ఓపిఓలు, జోనల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్‌టి, ఎస్ఎస్‌టి, రూట్ ఆఫీసర్లు ఈ సెంటర్ ద్వారా తమ ఓటు వినియోగించుకోవచ్చున్నారు. ఈ సదుపాయం మద్దూరు మున్సిపాలిటీలో ఓటు నమోదు ఉన్న ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ఫిబ్రవరి 7,8 తేదీల్లో సంబంధిత మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ సెంటర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఓటు వేయాలంటే ఫారంఎన్నికలనియామక లేఖ, ఎపిక్‌కార్డ్,ప్రభుత్వ ఐడీ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన ఉద్యోగులు ఫిబ్రవరి 11న జరిగే సాధారణ పోలింగ్‌లో ఓటు వేయలేరని స్పష్టం చేశారు